సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
సోమవారం 17 మార్చి 2025

# రోడ్లు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**


**కొత్తూరు రైల్వే క్రాసింగ్ నుండి కుమ్మరి గూడ జంక్షన్ బీటి రోడ్డు పనులు ప్రారంభం**






కొత్తూరు, సూర్య టుడే (మార్చి 16)బీ రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ఆర్డీసీఎల్ ద్వారా మంజూరైన కొత్తూరు రైల్వే క్రాసింగ్ నుండి కుమ్మరి గూడ జంక్షన్ వరకు 32 కోట్ల వ్యయం తో నిర్మించే 2.60 %ఖవీ% బిటి రోడ్డు పనులను, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. . గ్రామీణ రోడ్లు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం దుతుంది. గత ప్రభుత్వ నిరంకుశ పాలనకు ఈ రోడ్డు నిదర్శనం అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఎంపీటీసీ ఇందూరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివకుమార్ గౌడ్, మహేష్ గౌడ్, బాల్ రెడ్డి, చంద్రయ్య గౌడ్, విజయపాల్ రెడ్డి, చిలకమరి నరసింహ,హాసన్, విక్రమ్, పాశం కృష్ణ,గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ అయ్యప్ప దేవాలయానికి విరాళం అందజేసిన తుమ్మల జగన్ యాదవ్



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 16)షాద్ నగర్ నియోజకవర్గం లోని,నందిగామ మండలంలో అయ్యప్ప స్వామి దేవలయ పునర్మిణానికి ఎం ఎల్ సి నవీన్ రెడ్డి మరియు జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అంతిరెడ్డిగూడ గ్రామనికి చెందిన తుమ్మల జగన్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలసి 111116 /- విరాళం అందజేశారు. అనంతరం తుమ్మల జగన్ యాదవ్ మాట్లాడుతూ.... ఆలయ పునర్మిణాంలో నాకు అవకాశం ఇచ్చిన అయ్యప్ప స్వామికి రుణపడి ఉంటానని సంతోషంగా ఉందని తెలిపారు. ఆ అయ్యప్ప స్వామి దయతో వారు సుఖ సంతోషలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని స్వామి వారిని కమిటీ సభ్యులు కోరారు .ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బల్ రెడ్డి,దర్శన్ గౌడ్, తుమ్మల నరసింహ యాదవ్,దేపల్లి కుమార్ గౌడ్ ,మేకొండ కుమార్ గౌడ్, చేక్కల ఎలయ్య,గిరి ముదిరాజ్, జంగయ్య,లింగం, చించేటి కృష్ణ,శ్రీకాంత్ ,శ్రీను,నాగరాజు,నిరంజన్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..



తుర్కయంజాల్- సూర్యటుడే:రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం తుర్కయంజాల్ కూడలిలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్ ఆధ్వర్యంలో దహనం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ దళితుడు అయినందునే ఉన్నతవర్గాల ఎమ్మెల్యేలు అతని పోడియంపై విరుచుకుపడి అగౌరవప ర్చడం సరికాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

సభా మర్యాదలు పాటించకుండా స్పీకర్ ఎమ్మెల్యేలను అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు. దళితులకు టిఆర్ఎస్ పార్టీ కి ఎప్పుడైనా చిన్నచూపేనని జగదీశ్వర్ రెడ్డి కి ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో టిపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి ఇంచార్జ్ కొత్తకుర్మ యశ్వంత్,గుడ్ల అర్జున్,గుండా శ్రీశైలం, భాస్కర్ రావు, గుడ్ల తిరుమలేష్, రవి,సైదులు,భరత్ తదితరులు పాల్గొన్నారు

# పవనానందుల గొంతుక ఇప్పుడెందుకు మూగబోయింది?: భూమన

- కాశీనాయన క్షేత్రం కూల్చివేతపై వైసీపీ ఆందోళన
- పవన్, లోకేశ్ ల మధ్య సమన్వయ లోపం ఉందంటూ భూమన విమర్శలు
- కూల్చివేత వెనుక దుష్టశక్తులు ఎవరో తేల్చాలని డిమాండ్




రాష్ట్రంలో కాశీనాయన క్షేత్రంలో కూల్చివేతల వెనుక ఉన్న దుష్ట శక్తులను వెలికి తీయాలని వైసీపీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు సమస్యల్లో కూరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారుకాశీనాయన క్షేత్రాన్ని కూల్చివేయడం అంటే హిందూ ధర్మం గుండెపై బుల్డోజర్లతో దాడి చేయడమేనని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. అటవీ శాఖ పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పనిచేస్తుండగా, అటవీశాఖ అధికారులే కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు చేపట్టారని వెల్లడించారు. మరి, సనాతన ధర్మ పరిరక్షణ గురించి మాట్లాడే పవనానంద స్వామి వారి గొంతుక ఇప్పుడెందుకు మూగబోయిందని భూమన నిలదీశారు. గతంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై స్పందించిన పవన్, ఇప్పుడు కాశినాయన క్షేత్రం విషయంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

పైగా, మంత్రి నారా లోకేశ్ క్షమాపణ చెప్పడం, ఆయనే క్షేత్రాన్ని పునర్ నిర్మిస్తానని చెప్పడం వారి మధ్య వైరుధ్యాలకు నిదర్శనమని భూమన అన్నారు. సోషల్ మీడియాలో వీరి మధ్య ఉన్న విభేదాలు బహిరంగ రహస్యమేనని ఆయన గుర్తు చేశారు. గతంలో ఆలయాలను కూల్చిన వారే ఇప్పుడు కాశీనాయన క్షేత్రంపై దాడి చేశారని ఆయన ఆరోపించారు.

టైగర్ జోన్ పరిధిలో ఉందని దేవాదాయ శాఖ మంత్రి చెప్పడం చూస్తుంటే శ్రీశైలం క్షేత్రాన్ని కూడా కూల్చివేస్తారేమోనని అనుమానం కలుగుతోందని భూమన అన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ క్షేత్రాన్ని అటవీ చట్టాల నుంచి మినహాయించాలని కేంద్రానికి లేఖ రాశారని ఆయన గుర్తు చేశారు.

పవన్ కల్యాణ్ ఆదేశాలు లేకుండానే కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు జరిగాయా? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కూడా ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని ఆయన నిలదీశారు.

# కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

**మహాదేవ్ పూర్ గ్రామంలో గాయపడ్డ బీఆర్ఎస్ కార్యకర్త**



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 16)
కొందూర్గు మండలంమహాదేవ్ పూర్ గ్రామానికి చెందిన ఎనికెపల్లి రాజ్ కుమార్ గత కొంత కాలంగా కుడి కాలి గాయంతో బాధ పడుతున్నాడు. ఈ విషయం తెలుసున్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మరియు కొందుర్గు బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి రాజ్ కుమార్ ఇంటికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థిస్తులు తెలుసుకొని దైర్యంగా ఉండాలి
అని సూచిం చారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, జడ్పిటిసి తనయుడు రామకృష్ణ, మాదేవ్ పూర్ రవిందర్ రెడ్డి, రాములు, గణేష్, రవీందర్, అనిల్ కుమార్, రాకేష్, సతీష్ తదితరులు పరామర్శించారు.

# 20 ఏళ్ల కిందట తప్పిపోయి

**... ఇన్నాళ్లకు కుటుంబ సభ్యులను కలుసుకున్న వృద్ధుడు**

పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన అప్పారావు అనే వృద్ధుడు 20 ఏళ్ల కిందట తప్పిపోయి, అధికారుల చొరవతో ఇన్నాళ్లకు మళ్లీ తన కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు. పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆ వృద్ధుడ్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అప్పారావు 20 ఏళ్ల కిందట తమిళనాడులో రైల్వే స్టేషన్ లో తప్పిపోయాడు. రైలు దిగిన అప్పారావు, రైలు వెళ్లిపోవడంతో అక్కడే చిక్కుకుపోయాడు. నిరక్షరాస్యుడైన అప్పారావు, ఎటు వెళ్లాలో తెలియక, తమిళనాడులోనే ఓ రైతు వద్ద గొర్రెల కాపరిగా పనిలో చేరాడు. తన కుటుంబ సభ్యులను కలుసుకోవడం అతడి శక్తికి మించిన పనైంది. దాంతో ఆ ఆశలు వదిలేసి, ఆ రైతు వద్ద వెట్టిచాకిరీలో కొనసాగాడు. కాగా, జనవరిలో తమిళనాడులో అధికారులు కూలీల వివరాలు సేకరిస్తుండగా, అప్పారావు వ్యవహారం బయటపడింది. వారు అప్పారావు తప్పిపోయిన విషయాన్ని ఏపీ అధికారులకు తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్... అప్పారావు విషయాన్ని అతడి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అప్పారావును తమిళనాడు నుంచి తీసుకువచ్చి కుమార్తె సాయమ్మకు అప్పగించారు. అటు, అప్పారావుతో వెట్టిచాకిరీ చేయించుకున్న రైతు నుంచి తమిళనాడు ప్రభుత్వం రూ.2 లక్షలు వసూలు చేసింది. ఆ మొత్తానికి మరో రూ.30 వేలు కలిపి మొత్తం రూ.2.30 లక్షల చెక్ ను అప్పారావుకు అందజేసింది.

# పల్లెలకు రోడ్లు ఎంతో అవసరం.

**అందే బాబయ్య ,వెంకటేష్ గుప్తా..**



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 16)
ఫరూక్ నగర్ మండలంమొగిలిగిద్ద గ్రామం లో ఎన్.ఆర్.జి.ఎస్ కేంద్ర నిధుల తో రోడ్లను ఆదివారం భారతీయ జనతా పార్టీ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య సీనియర్ నాయకులు వెంకటేష్ గుప్తా రోడ్లను పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ... పల్లెలకు రోడ్లు ఎంతో అవసరం అని అన్నారు. గ్రామాల రోడ్లు కు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీ అరుణమ్మ గారికి ప్రధాన మంత్రి గారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈకార్యక్రమంలో పోగుల నర్సింలు,అంబటి శివశంకర్, పిల్లి సురేష్ , మైస సురేష్, మాధగారి రాఘవేందర్,మాధగారి మహేష్, మల్లెల ఆనంద్,సార అంజయ్య గ్రామ యువకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.